RNI NO.APTEL/2013/49614

విలేకరులు కావలెను

ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా సర్క్యులేటెడ్ కలిగియుండి ఆంధ్రప్రజలందరి మన్ననలను పొందుతున్న రాజనీతి దినపత్రికకు జిల్లా వ్యాప్తంగా విలేకరులు కావలెను.

ఇతర వివరాలకు వెంటనే సంప్రదించండి:

కాకర్ల పద్మజ చీఫ్ ఎడిటర్

మొబైల్: 9618501530

శ్రీమతి కాకర్ల పద్మజ ప్రధాన సంపాదకత్వంలో

# రాజనీతి

సమగ్ర తెలుగు దినపత్రిక

సంపుటి : 13 | సంచిక : 159 | అన్నమయ్య జిల్లా | చీఫ్ ఎడిటర్ : కాకర్ల పద్మజ | శుక్రవారం 19 జూన్ 2026 | పేజీలు : 04 | వెల : రూ. 2/-




మిగతా 2లో....

## ఆక్వా రైతులకు ఊరట: కిలోకు రూ.4 తగ్గనున్న ఆక్వా ఫీడ్ ధర



అమరావతి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఆక్వా రైతులకు భారీ ఉపశమనం కలిగించేలా ఒక కీలక నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్రంలో ఆక్వా రైతులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలు, పెరుగుతున్న పెట్టుబడి ఖర్చులపై ఆక్వా రైతులు మరియు ఆక్వా ఫీడ్ తయారీ సంస్థల ప్రతినిధులతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేకంగా సమావేశమై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సమీక్షా సమావేశంలో ఆక్వా రైతులపై రోజురోజుకు పెరుగుతున్న ఉత్పత్తి వ్యయాల (పెట్టుబడి ఖర్చుల) భారాన్ని తగ్గించాల్సిన అవసరం ఎంతైనా ఉందని సీఎం చంద్రబాబు నాయుడు ప్రతినిధులకు సూచించారు. ముఖ్యమంత్రి చేసిన ఈ విజ్ఞప్తిని, ఆక్వా రంగ ప్రయోజనాలను సానుకూలంగా పరిగణనలోకి తీసుకున్న ఆక్వా ఫీడ్ తయారీ సంస్థలు మార్కెట్‌లో ఫీడ్ ధరలను తగ్గించేందుకు అంగీకరించాయి. ఇందులో భాగంగా ఆక్వా ఫీడ్ ధరను ప్రతి కిలోకు రూ.4 చొప్పున తగ్గించాలని అధికారికంగా నిర్ణయించారు.ప్రభుత్వం మరియు ఫీడ్ తయారీ సంస్థల మధ్య జరిగిన ఈ చర్చల సఫలీకృతం వల్ల రాష్ట్రవ్యాప్తంగా ఉన్న వేలాది మంది ఆక్వా రైతులకు సాగు ఖర్చులు గణనీయంగా తగ్గి, పెద్ద ఎత్తున ఆర్థిక ఉపశమనం లభించనుంది. ఆంధ్రప్రదేశ్‌లో అత్యంత ప్రాధాన్యత కలిగిన ఆక్వా రంగం స్థిరమైన అభివృద్ధి సాధించడానికి, అలాగే నష్టాల్లో ఉన్న రైతుల సంక్షేమాన్ని కాపాడటానికి కూటమి ప్రభుత్వం భవిష్యత్తులోనూ అన్ని రకాల అవసరమైన చర్యలను నిరంతరం కొనసాగిస్తుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేసినట్లు సమాచారం.

## భూకబ్జాదారులపై కఠిన చర్యలు తప్పవు: సీఎం రేవంత్ రెడ్డి హెచ్చరిక



హైదరాబాద్: వనస్థలిపురం ప్రాంతంలో దేవుడి భూములను సైతం కొందరు కబ్జా చేశారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ మరియు దేవాలయ భూములను ఆక్రమించే వారిని ఎంతమాత్రం ఉపేక్షించబోమని, అలాంటి వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టమైన హెచ్చరికలు జారీ చేశారు. భూకబ్జాల వల్ల సామాన్య ప్రజలు ఇబ్బందులు పడకుండా ఉండేందుకు, ప్రభుత్వ ఆస్తులను కాపాడేందుకే తమ ప్రభుత్వం 'హైడ్రా' వ్యవస్థను తీసుకొచ్చిందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. అయితే, కొందరు స్వార్థ ప్రయోజనాల కోసం హైడ్రాను ఒక భూతంలా చిత్రీకరిస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించేలా విమర్శలు చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. అక్రమ ఆక్రమణలను పూర్తిగా తొలగించి, ప్రజా ఆస్తులను కాపాడటమే హైడ్రా యొక్క ప్రధాన లక్ష్యమని సీఎం స్పష్టం చేశారు. నగర భవిష్యత్తు కోసం ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మూసీ నది పునరుజ్జీవన కార్యక్రమానికి కొందరు కావాలనే అడ్డంకులు సృష్టిస్తున్నారని రేవంత్ రెడ్డి ఆరోపించారు. కేవలం పర్యావరణ పరిరక్షణ, హైదరాబాద్ నగర భవిష్యత్తును మాత్రమే దృష్టిలో పెట్టుకొని ఈ కార్యక్రమాలను తాము అమలు చేస్తున్నామని చెప్పారు.దేశ రాజధాని ఢిల్లీతో పాటు దేశంలోని పలు ప్రధాన నగరాలు ప్రస్తుతం తీవ్రమైన వాయు కాలుష్య సమస్యలను ఎదుర్కొంటున్నాయని సీఎం గుర్తుచేశారు. భవిష్యత్తులో మన హైదరాబాద్ నగరానికి అలాంటి దుస్థితి రాకుండా ముందస్తు జాగ్రత్తగా పెద్ద ఎత్తున మొక్కల పెంపకం (హరితహారం) కార్యక్రమాలు చేపడుతున్నామని వెల్లడించారు. నగరంలో పచ్చదనాన్ని భారీగా పెంచడం ద్వారా హైదరాబాద్‌ను కాలుష్య రహిత మహానగరంగా తీర్చిదిద్దడమే తమ ప్రభుత్వ సంకల్పమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

## 'జీరో కల్టివేషన్' సాధించిన విశాఖ రేంజ్ పోలీసులు : హోం మంత్రి వంగలపూడి అనిత



అనకాపల్లి, జూన్ 18: మాదకద్రవ్యాల రహిత ఆంధ్రప్రదేశ్ నిర్మాణంలో భాగంగా విశాఖపట్నం రేంజ్ పోలీసులు చారిత్రాత్మక విజయం సాధించారు. బుధవారం అనకాపల్లి జిల్లా పరవాడలో 490 కేసులకు సంబంధించిన సుమారు 20,876 కేజీల గంజాయిని, 23.68 కేజీల హషీష్ ఆయిల్‌ను సీనియర్ పోలీసు అధికారుల సమక్షంలో బహిరంగంగా ధ్వంసం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ.. గంజాయి నెట్‌వర్క్‌లను సమూలంగా ధ్వంసం చేస్తూ, గిరిజన రైతులకు లాభదాయకమైన ప్రత్యామ్నాయ జీవనోపాధి కల్పిస్తున్నామని తెలిపారు. యువతను ఈ మత్తు పదార్థాల బారిన పడకుండా కాపాడడమే తమ ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యత అని స్పష్టం చేశారు. విశాఖపట్నం రేంజ్ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ గోపీనాథ్ జట్టి మాట్లాడుతూ.. జులై 2024లో తాము నిర్దేశించుకున్న 'జీరో కల్టివేషన్' (గంజాయి సాగు లేని స్థితి) లక్ష్యాన్ని జనవరి 2026 నాటికి 100 శాతం సాధించామని వెల్లడించారు. 2021-22లో ఒక్క అల్లూరి సీతారామరాజు జిల్లాలోనే 7,515 ఎకరాలుగా ఉన్న గంజాయి సాగును, డ్రోన్ల నిఘా మరియు ప్రత్యామ్నాయ పంటల ప్రోత్సాహంతో ప్రస్తుతం 0 ఎకరాలకు తీసుకువచ్చామని ప్రకటించారు. రేంజ్ పరిధిలో 1,142 ఎన్‌డీపీఎస్ కేసులు నమోదు చేసి, 3,377 మందిని అరెస్ట్ చేశాము. 65,560 కేజీల గంజాయి, 83.19 కేజీల హషీష్ ఆయిల్, రవాణాకు వాడిన 832 వాహనాలను స్వాధీనం చేసుకున్నాము. రూ.11.02 కోట్ల విలువైన డ్రగ్స్ సంబంధిత ఆస్తులను ఫ్రీజ్ చేశాము. 132 మందిపై పిట్ ఎన్‌డీపీఎస్ ప్రతిపాదనలు సిద్ధం చేయగా, 51 మందిని నిర్బంధంలో ఉంచాము.పరవాడలో అంతర్జాతీయ శ్రీలంక డ్రగ్స్ మాఫియాతో సంబంధమున్న ముఠాను ఛేదించి, రూ.1.07 కోట్ల విలువైన 213.360 కేజీల గంజాయిని పట్టుకున్నాము. అలాగే అన్నవరంలో రూ.1.04 కోట్ల విలువైన 209 కేజీల గంజాయితో తరలిస్తున్న అంతర్రాష్ట్ర ముఠాను అరెస్ట్ చేశాము.గంజాయి సాగు మానేసిన గిరిజన ప్రాంతాల్లో ప్రత్యామ్నాయ పంటల కోసం 29,840 ఎకరాల్లో 1.59 కోట్ల మొక్కలను పంపిణీ చేసినట్లు అధికారులు తెలిపారు. అలాగే 415 మంది యువతకు ఉపాధి కోసం నైపుణ్య శిక్షణ, 80 మంది మహిళలకు టైలరింగ్‌లో ఉపాధి శిక్షణ ఇచ్చామన్నారు. రేంజ్ పరిధిలో నిర్వహించిన 22,050 అవగాహన కార్యక్రమాల ద్వారా సుమారు 12.72 లక్షల మంది ప్రజల్లో చైతన్యం తెచ్చామని, దీనివల్ల 234 గ్రామాలు 'డ్రగ్-ఫ్రీ గ్రామాలు'గా నమోదయ్యాయని పేర్కొన్నారు. ఈ విస్తృత కార్యక్రమంలో పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబుతో పాటు ఐదు జిల్లాల సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ అమిత్ బర్దర్ (అల్లూరి సీతారామరాజు), తుహిన్ సిన్హా (అనకాపల్లి), ఏ.ఆర్.దామోదర్ (విజయనగరం), ఎస్.వి.మాధవ్ రెడ్డి (పార్వతీపురం మన్యం), కె.వి.మహేశ్వర్ రెడ్డి (శ్రీకాకుళం) మరియు ఇతర ఉన్నత పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పోలీసుల తీరుపై వైఎస్ జగన్ మండిపాటు



విజయవాడ: గాదె సాయికృష్ణ అదృశ్యం వ్యవహారంలో రాష్ట్ర పోలీసుల తీరు అత్యంత అమానుషంగా మరియు బాధ్యతారాహిత్యంగా ఉందని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ (వైసీపీ) అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తార్ను. బాధితుడి కుటుంబానికి వైసీపీ అన్ని విధాలా అండగా ఉంటుందని ఆయన స్పష్టం చేశార్ను. మీడియా సమావేశంలో వైఎస్ జగన్ మాట్లాడుతూ ఈ కేసులోని దారుణాలను వెల్లడించార్ను. "గత నెల మే 9వ తేదీన సాయికృష్ణను పోలీసులు తమ ఆధీనంలోకి తీసుకువెళ్లార్ను. అప్పటి నుంచి తన కుమారుడు ఎక్కడ ఉన్నాడో చెప్పాలని, అతడి ప్రాణాలకు ఏమైందోనని సాయికృష్ణ తల్లి పోలీసులను పలుమార్లు వేడుకుంద్ని. రోజుల తరబడి ఆ పోలీస్ స్టేషన్ చుట్టూ తిరిగినా ఏ ఒక్క అధికారి కూడా ఆమెకు సరైన సమాధానం ఇవ్వలేదు" అని జగన్ ఆవేదన వ్యక్తం చేశార్ను. పోలీసుల నిర్లక్ష్యం ఏ స్థాయికి చేరిందంటే.. "న్యాయం కోసం పోలీస్ స్టేషన్ మెట్లెక్కిన ఆ కన్నతల్లికి.. 'నీ కొడుకు ఇక రాడు, ఫోటోకు దండ వేసుకో' అని పోలీసులు అత్యంత క్రూరంగా సమాధానమిచ్చారు" అని వైఎస్ జగన్ తీవ్రంగా విమర్శించార్ను. బాధ్యత గల స్థానంలో ఉండి ఒక తల్లి ఆవేదనను అపహాస్యం చేయడం పోలీసుల అరాచక పాలనకు అద్దం పడుతోందన్నార్ను. అంతేకాకుండా, ఆమె ఇచ్చిన రాతపూర్వక ఫిర్యాదును కూడా కనీసం స్వీకరించకుండా చెత్తబుట్టలో పడేశారని జగన్ మండిపడ్డార్ను. స్థానిక పోలీసులపై నమ్మకం లేకపోవడం, చట్టాన్ని రక్షించాల్సిన వారే అన్యాయానికి ఒడిగట్టడంతో.. న్యాయం కోసం సాయికృష్ణ తల్లి చివరకు హైకోర్టును ఆశ్రయించి 'యస్ కార్పస్' పిటిషన్ దాఖలు చేయాల్సిన దుస్థితి వచ్చిందని జగన్ గుర్తుచేశార్ను. ఈ ఘోర ఘటన వెనుక ఉన్న పూర్తి నిజాలు తక్షణమే వెలుగులోకి రావాలని, బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా ప్రభుత్వం బాధ్యులను కఠినంగా శిక్షించాలని వైఎస్ జగన్ డిమాండ్ చేశార్ను.

# థోరియం ఆధారిత విద్యుత్ వైపు భారత్ అడుగులు: వివాటెక్ సదస్సులో పీఎం నరేంద్ర మోదీ

ఫ్రాన్స్ రాజధాని పారిస్‌లో జరుగుతున్న ఐరోపాలోనే అతిపెద్ద సాంకేతిక సదస్సు 'వివాటెక్' 10వ ఎడిషన్‌లో భారత ప్రధాని నరేంద్ర మోదీ గురువారం ప్రసంగించారు. సాంకేతిక పరిజ్ఞానం అనేది కొందరికే పరిమితం కాకుండా ప్రజాస్వామ్యీకరణ చెందాలని ఆయన బలమైన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా భారతదేశ సాంకేతిక సామర్థ్యాలను ప్రపంచ దేశాలకు వివరిస్తూ, ఇటీవల దేశీయ సివిల్ న్యూక్లియర్ ప్రోటోటైప్ ఫాస్ట్ బ్రీడర్ రియాక్టర్ క్రిటికాలిటీని సాధించిందని వెల్లడించారు. ఇది భారతదేశ మూడంచెల అణుశక్తి దార్శనికతకు, మనకున్న విస్తారమైన థోరియం నిల్వల వినియోగానికి మనల్ని మరింత దగ్గర చేసిందని ప్రధాని స్పష్టం చేశారు. సాంకేతికతలో ఆవిష్కరణలతో పాటు అందరికీ దానికి సంబంధించిన సౌలభ్యం లభించడం ఎంతో ముఖ్యమని ప్రధాని పేర్కొన్నారు. "భారతదేశానికి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ లేదా ఏఐ అంటే 'ఆల్ ఇన్‌క్లూసివ్' . మార్పులు వస్తున్న ఈ యుగంలో సాంకేతికత అనేది సమాజంలోని ప్రతి ఒక్కరికీ ప్రయోజనం చేకూర్చాలి" అని మోదీ అన్నారు. అంతరిక్ష రంగంలో చంద్రుని దక్షిణ ధ్రువానికి సమీపంలో ల్యాండ్ అయిన మొదటి దేశంగా భారత్ రికార్డు సృష్టించిందని గుర్తుచేశారు. ఈ సదస్సులో వివాటెక్ 'ఏఐ కంట్రీ పార్టనర్'గా భారత్ వ్యవహరిస్తోందని, గ్లోబల్ ఇన్వెస్టర్లకు భారత్ ఒక అద్భుతమైన గమ్యస్థానమని, ప్రైవేట్ పరిశ్రమలను ప్రోత్సహించేందుకు 50 బిలియన్ డాలర్ల కంటే ఎక్కువ ప్రత్యేక ప్రోత్సాహకాలను అందిస్తున్నామని పిలుపునిచ్చారు. ఈ సాంకేతిక సదస్సుకు ముందు ప్రధాని నరేంద్ర మోదీ పారిస్‌లో ప్రముఖ అంతర్జాతీయ కంపెనీల చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్లతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. షిప్పింగ్, లాజిస్టిక్స్, రైల్వేలు, నిర్మాణం మరియు కృత్రిమ మేధస్సు రంగాలలో పరస్పర సహకారం మరియు పెట్టుబడుల విస్తరణపై చర్చించారు. ప్రధానిని కలిసిన వారిలో సీఎంఏ సీజీఎం గ్రూప్ చైర్మన్ రోడోల్ఫ్ సాడే, మిస్ట్రల్ ఏఐ కో-ఫౌండర్ ఆర్థర్ మెన్ష్, ఆల్‌స్టోమ్ సీఈఓ మార్టిన్ సియాన్, మరియు సెయింట్-గోబైన్ చైర్మన్ బెనాయిట్ బాజిన్ తదితరులు ఉన్నారు. సాంకేతికతలో ఆవిష్కరణలతో పాటు అందరికీ దానికి సంబంధించిన సౌలభ్యం లభించడం ఎంతో ముఖ్యమని ప్రధాని పేర్కొన్నారు. "భారతదేశానికి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ లేదా ఏఐ అంటే 'ఆల్ ఇన్‌క్లూసివ్' మార్పులు వస్తున్న ఈ యుగంలో సాంకేతికత అనేది సమాజంలోని ప్రతి ఒక్కరికీ ప్రయోజనం చేకూర్చాలి" అని మోదీ అన్నారు. అంతరిక్ష రంగంలో చంద్రుని దక్షిణ ధ్రువానికి సమీపంలో ల్యాండ్ అయిన మొదటి దేశంగా భారత్ రికార్డు సృష్టించిందని గుర్తుచేశారు. ఈ సదస్సులో వివాటెక్ 'ఏఐ కంట్రీ పార్టనర్'గా భారత్ వ్యవహరిస్తోందని, గ్లోబల్ ఇన్వెస్టర్లకు భారత్ ఒక అద్భుతమైన గమ్యస్థానమని, ప్రైవేట్ పరిశ్రమలను ప్రోత్సహించేందుకు 50 బిలియన్ డాలర్ల కంటే ఎక్కువ ప్రత్యేక ప్రోత్సాహకాలను అందిస్తున్నామని పిలుపునిచ్చారు. ఈ సాంకేతిక సదస్సుకు ముందు ప్రధాని నరేంద్ర మోదీ పారిస్‌లో ప్రముఖ అంతర్జాతీయ కంపెనీల చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్లతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. షిప్పింగ్, లాజిస్టిక్స్, రైల్వేలు, నిర్మాణం మరియు కృత్రిమ మేధస్సు రంగాలలో పరస్పర సహకారం మరియు పెట్టుబడుల విస్తరణపై చర్చించారు. ప్రధానిని కలిసిన వారిలో సీఎంఏ సీజీఎం గ్రూప్ చైర్మన్ రోడోల్ఫ్ సాడే, మిస్ట్రల్ ఏఐ కో-ఫౌండర్ ఆర్థర్ మెన్ష్, ఆల్‌స్టోమ్ సీఈఓ మార్టిన్ సియాన్, మరియు సెయింట్-గోబైన్ చైర్మన్ బెనాయిట్ బాజిన్ తదితరులు ఉన్నారు. భారత్-యూరోపియన్ యూనియన్ సంబంధాల గురించి ప్రధాని మాట్లాడుతూ.. ఈ సంవత్సరం ప్రారంభంలో భారత్-ఈయూ మధ్య చారిత్రాత్మక ఉచిత వాణిజ్య ఒప్పందం ముగిసిందని, ఇది ప్రతిభ, సాంకేతికత మరియు పర్యాటక రంగాల మార్పిడికి కొత్త మార్గాలను తెరుస్తుందని పేర్కొన్నారు. అలాగే 'భారత్-ఫ్రాన్స్ ఆవిష్కరణల సంవత్సరం' ద్వారా ఫ్రాన్స్ ఇరు దేశాల టెక్ పర్యావరణ వ్యవస్థలను దగ్గర చేస్తోందన్నారు. గత దశాబ్ద కాలంలో సాంకేతికత ఆధారంగా భారత్ సాధించిన ప్రగతిని ప్రధాని అభినందించారు. ప్రపంచంలోనే అతిపెద్ద డిజిటల్ ఐడెంటిటీ సిస్టమ్, అతిపెద్ద డిజిటల్ పేమెంట్స్ ప్లాట్‌ఫారమ్ మన సొంతమని చెప్పారు. "మన యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ వల్ల నేడు ప్రపంచంలో జరిగే మొత్తం రియల్ టైమ్ డిజిటల్ లావాదేవీలలో సగం భారతదేశంలోనే జరుగుతున్నాయి. ఇప్పుడు ఈ యూపీఐ సేవలను ఫ్రాన్స్‌లోని ప్రసిద్ధ ఈఫిల్ టవర్ లేదా పారిస్ విమానాశ్రయంలో కూడా సులభంగా వినియోగించుకోవచ్చు" అని ప్రధాని నరేంద్ర మోదీ గర్వంగా ప్రకటించారు.

# ప్రపంచ రికార్డు దిశగా ఎలాన్ మస్క్ సంస్థ




న్యూయార్క్ : ప్రపంచ స్టాక్ మార్కెట్ చరిత్రలోనే అత్యంత భారీ ఐపీఓలలో ఒకటిగా నిలవబోతున్న స్పేస్‌ఎక్స్ ప్రజా వాటాల విక్రయానికి ప్రపంచవ్యాప్తంగా పెట్టుబడిదారుల నుంచి అపూర్వ స్పందన లభిస్తోంది. టెక్నాలజీ రంగ దిగ్గజ వ్యాపారవేత్త ఎలాన్ మస్క్‌కు చెందిన స్పేస్‌ఎక్స్ సంస్థ చేపట్టనున్న ఈ భారీ ఐపీఓ ఇప్పటికే ప్రపంచ ఆర్థిక వర్గాల్లో ప్రధాన చర్చాంశంగా మారింది. అంతర్జాతీయ ఆర్థిక వర్గాల సమాచారం ప్రకారం, స్పేస్‌ఎక్స్ సమీకరించాలనుకుంటున్న నిధుల కంటే అనేక రెట్లు ఎక్కువ స్థాయిలో పెట్టుబడిదారుల ఆసక్తి వ్యక్తమవుతోంది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రముఖ సంస్థాగత పెట్టుబడిదారులు భారీ మొత్తంలో షేర్ల కొనుగోలుకు ముందుకొచ్చినట్లు తెలుస్తోంది. ఇప్పటికే బిలియన్ల డాలర్ల విలువైన కొనుగోలు ఆర్డర్లు నమోదయ్యాయని మార్కెట్ వర్గాలు పేర్కొంటున్నాయి. స్పేస్‌ఎక్స్ ఈ ఐపీఓ ద్వారా సుమారు 75 బిలియన్ డాలర్ల నిధులను సమీకరించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు సమాచారం. ప్రస్తుత అంచనాల ప్రకారం కంపెనీ విలువ 1.75 ట్రిలియన్ డాలర్లకు చేరే అవకాశముంది. ఈ స్థాయిలో విలువను అందుకుంటే ప్రపంచంలోని అత్యంత విలువైన టెక్నాలజీ సంస్థల జాబితాలో స్పేస్‌ఎక్స్ కీలక స్థానం దక్కించుకోనుంది. ప్రస్తుతం ప్రపంచంలోనే అతిపెద్ద ఐపీఓ రికార్డు సౌదీ అరామ్‌కో పేరిట ఉంది. 2019లో ఆ సంస్థ సుమారు 29.4 బిలియన్ డాలర్లను సమీకరించి చరిత్ర సృష్టించింది. అయితే స్పేస్‌ఎక్స్ లక్ష్యంగా పెట్టుకున్న నిధుల సమీకరణ ఆ రికార్డును భారీ తేడాతో అధిగమించే అవకాశం ఉందని మార్కెట్ విశ్లేషకులు భావిస్తున్నారు. స్పేస్‌ఎక్స్‌పై పెట్టుబడిదారుల విశ్వాసానికి ప్రధాన కారణం సంస్థ సాధించిన సాంకేతిక విజయాలే. స్టార్‌లింక్ ఉపగ్రహ ఇంటర్నెట్ సేవలు ప్రపంచవ్యాప్తంగా వేగంగా విస్తరిస్తుండగా, పునర్వినియోగ రాకెట్ సాంకేతికతలో స్పేస్‌ఎక్స్ ఇప్పటికే అగ్రస్థానంలో నిలిచింది. భవిష్యత్తులో చంద్రుడు, అంగారక గ్రహ యాత్రలకు సంబంధించిన ప్రాజెక్టులు, అంతరిక్ష ఆధారిత కమ్యూనికేషన్ వ్యవస్థలు, కృత్రిమ మేధస్సు రంగాల్లో సంస్థ ప్రణాళికలు పెట్టుబడిదారుల్లో మరింత ఆశావాదాన్ని పెంచుతున్నాయి. మార్కెట్ వర్గాల అంచనాల ప్రకారం, ఐపీఓకు వచ్చిన డిమాండ్ ఇప్పటికే అందుబాటులో ఉన్న షేర్లను మించి వెళ్లింది. కొందరు విశ్లేషకులు దీనిని ఆధునిక ఆర్థిక చరిత్రలోనే అత్యంత ఆసక్తికరమైన ప్రజా వాటాల విక్రయంగా అభివర్ణిస్తున్నారు. స్పేస్‌ఎక్స్ షేర్లకు లభిస్తున్న స్పందనను బట్టి చూస్తే, ఈ ఐపీఓ ప్రపంచ పెట్టుబడి మార్కెట్లలో కొత్త రికార్డులకు నాంది పలికే అవకాశాలు కనిపిస్తున్నాయి. అయితే మరోవైపు, కంపెనీ విలువ అంచనాలు అత్యంత భారీ స్థాయిలో ఉండటం, భవిష్యత్ ఆదాయాలపై ఆధారపడిన వ్యాపార నమూనా కారణంగా పెట్టుబడిదారులు జాగ్రత్తగా వ్యవహరించాలని కొందరు ఆర్థిక నిపుణులు సూచిస్తున్నారు. అయినప్పటికీ, ఎలాన్ మస్క్ నాయకత్వం, స్పేస్‌ఎక్స్ సాంకేతిక ఆధిపత్యం, భవిష్యత్ వృద్ధి అవకాశాలు ఈ ఐపీఓను ప్రపంచ మార్కెట్లలో అత్యంత ప్రతిష్ఠాత్మకమైన ఆఫరింగ్‌గా నిలిపాయి

# హైదరాబాద్‌లోకి యెజ్డీ, బీఎస్ఏ కొత్త స్క్రాంబ్లర్ బైకులు

హైదరాబాద్ : ద్విచక్ర వాహన ప్రియులను ఆకట్టుకునేందుకు యెజ్డీ, బీఎస్ఏ బ్రాండ్‌లు తమ సరికొత్త స్క్రాంబ్లర్ మోటార్‌సైకిళ్లను హైదరాబాద్ మార్కెట్లో విడుదల చేశాయి. క్లాసిక్ లెజెండ్స్ సంస్థకు చెందిన ఈ ప్రముఖ బ్రాండ్‌లు 'యెజ్డీ స్క్రాంబ్లర్ 350', 'బీఎస్ఏ స్క్రాంబ్లర్ 650' మోడళ్లను అధికారికంగా అందుబాటులోకి తీసుకొచ్చాయి. నగర రహదారులతో పాటు హైవేలు, కఠినమైన ఆఫ్‌రోడ్ మార్గాల్లోనూ అద్భుతమైన పనితీరును అందించేలా ఈ బైకులను రూపొందించారు. యువ రైడర్లను లక్ష్యంగా చేసుకుని శక్తివంతమైన ఇంజన్లు, ఆధునిక సాంకేతికత, క్లాసిక్ డిజైన్‌లతో ఈ మోడళ్లను అభివృద్ధి చేసినట్లు సంస్థ ప్రతినిధులు తెలిపారు. మోటార్‌సైక్లింగ్ ప్రపంచంలో ఎస్‌యూవీ తరహా అనుభూతిని అందించే వాహనాలుగా ఇవి నిలుస్తాయని క్లాసిక్ లెజెండ్స్ సహ వ్యవస్థాపకుడు అనుపమ్ థరేజా పేర్కొన్నారు. భారతదేశంలోనే అత్యంత తేలికైన 350 సీసీ స్క్రాంబ్లర్ బైక్‌గా యెజ్డీ స్క్రాంబ్లర్ 350 ప్రత్యేక గుర్తింపు పొందింది. సరికొత్త లిక్విడ్ కూల్డ్ కటార్ ఇంజన్‌తో రూపొందిన ఈ బైక్ అద్భుతమైన టార్క్-టు-వెయిట్ నిష్పత్తిని కలిగి ఉంది. ప్రారంభ ఆఫర్ కింద ఈ మోడల్ ఎక్స్-షోరూమ్ ధర రూ.1,99,950గా నిర్ణయించారు. ఇక బీఎస్ఏ స్క్రాంబ్లర్ 650 బ్రిటీష్ క్లాసిక్ స్టైల్‌ను ప్రతిబింబించేలా రూపొందించబడింది. గోల్డ్ స్టార్ కటాలినా డిజైన్ ప్రభావంతో వచ్చిన ఈ బైక్ దేశంలోనే ఏకైక 650 సీసీ సింగిల్ సిలిండర్ ఇంజన్‌తో శక్తిని అందిస్తుంది. తక్కువ, మధ్యస్థ వేగాల్లో అత్యుత్తమ టార్క్‌ను అందించే ఈ ప్రీమియం మోడల్ ప్రారంభ ధర రూ.3,24,950గా ఉంది. వినియోగదారుల నమ్మకాన్ని పెంచేందుకు కంపెనీ ప్రత్యేక




వారెంటీ సదుపాయాలను కూడా ప్రకటించింది. ఈ రెండు మోడళ్లపై 4 సంవత్సరాలు లేదా 50,000 కిలోమీటర్ల వరకు ప్రామాణిక వారెంటీ లభిస్తుంది. అదనంగా వారెంటీని 6 సంవత్సరాల వరకు పొడిగించుకునే అవకాశం కూడా కల్పించారు. ఒక సంవత్సరం పాటు ఉచిత రోడ్‌సైడ్ సహాయం సేవలతో పాటు దేశవ్యాప్తంగా 400కిపైగా సర్వీస్ కేంద్రాల మద్దతును సంస్థ అందిస్తోంది. క్లాసిక్ డిజైన్, ఆధునిక సాంకేతికత, ఆఫ్‌రోడ్ సామర్థ్యాల కలయికతో వచ్చిన ఈ కొత్త స్క్రాంబ్లర్ మోడళ్లు హైదరాబాద్‌తో పాటు దేశవ్యాప్తంగా అడ్వెంచర్ బైక్ ప్రేమికులను ఆకట్టుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి.

# ఎల్పీజీ కొరతతో ఐఆర్‌సీటీసీ కీలక నిర్ణయం.. రైళ్లలో మళ్లీ వంటలు

న్యూఢిల్లీ : పశ్చిమ ఆసియాలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల ప్రభావంతో దేశవ్యాప్తంగా వాణిజ్య ఎల్పీజీ సిలిండర్ల కొరత ఏర్పడుతోంది. ఈ నేపథ్యంలో ప్రయాణికుల ఆహార సరఫరాకు ఎలాంటి అంతరాయం కలగకుండా ఇండియన్ రైల్వే క్యాటరింగ్ అండ్ టూరిజం కార్పొరేషన్ (ఐఆర్‌సీటీసీ) కీలక నిర్ణయం తీసుకుంది. గతంలో భద్రతా కారణాలతో నిలిపివేసిన కదులుతున్న రైళ్లలో వంట చేసే విధానాన్ని మళ్లీ అమల్లోకి తీసుకురావాలని నిర్ణయించింది. అయితే ఈసారి సంప్రదాయ గ్యాస్ స్టవ్‌ల స్థానంలో పూర్తిగా విద్యుత్ ఆధారిత ఇండక్షన్ స్టవ్‌లను వినియోగిస్తూ ఆహార తయారీ చేపట్టనుంది. దేశవ్యాప్తంగా ప్రతిరోజూ సుమారు 17 లక్షల భోజనాలను 1,400కు పైగా రైళ్లలో ఐఆర్‌సీటీసీ సరఫరా చేస్తోంది. ఈ భారీ వ్యవస్థను నిరంతరాయంగా కొనసాగించేందుకు విద్యుత్ సదుపాయం కలిగిన ఎల్‌హెచ్‌బీ ప్యాంట్రీ కార్లలో వంట ప్రక్రియను ప్రారంభించింది. రాజధాని, శతాబ్ది, దురంతో, వందే భారత్ వంటి ప్రీమియం రైళ్లలో ఇప్పటికే ఎల్‌హెచ్‌బీ కోచ్‌లు వినియోగంలో ఉండటంతో ఈ మార్పు అమలు సులభమవుతుందని అధికారులు భావిస్తున్నారు. అంతేకాకుండా ప్రధాన రైల్వే స్టేషన్లలో ఇండక్షన్ ఆధారిత వంటకు అవసరమైన విద్యుత్ మౌలిక సదుపాయాలను కూడా సిద్ధం చేసినట్లు వెల్లడించారు. ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు గ్యాస్ సరఫరాలో ప్రాధాన్యత కల్పించాలని ఇండియన్ ఆయిల్, భారత్ పెట్రోలియం, హిందుస్తాన్ పెట్రోలియం సంస్థలతో ప్రత్యేక ఒప్పందాలు కుదుర్చుకున్నట్లు ఐఆర్‌సీటీసీ అధికారులు తెలిపారు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా ఉన్న బేస్ కిచెన్లు, క్లస్టర్ కిచెన్లు, క్యాటరింగ్ యూనిట్ల నిర్వహణకు రోజుకు సుమారు వెయ్యి వాణిజ్య ఎల్పీజీ సిలిండర్లు అవసరమవుతున్నాయి. గ్యాస్ కొరత పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైల్వే స్టేషన్లలోని ఫుడ్ ప్లాజాలు, రిఫ్రెష్‌మెంట్ గదులు, జన ఆహార్ కేంద్రాలు కూడా ఇండక్షన్ కుక్కర్లు, మైక్రోవేవ్ ఓవెన్ల వినియోగాన్ని పెంచాలని ఐఆర్‌సీటీసీ సూచించింది. ఈ మార్పుల వల్ల రైల్వే క్యాటరింగ్ వ్యవస్థలో జరిగే మొత్తం వంట ప్రక్రియలో దాదాపు 60 శాతం వరకు విద్యుత్ ఆధారిత విధానానికి మారే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. ఇంధన సరఫరాలో ఏర్పడిన అంతరాయం కారణంగా ఐఆర్‌సీటీసీ ఆర్థిక పరిస్థితిపై కూడా ప్రభావం పడినట్లు సమాచారం. ముడి సరుకులు, గ్యాస్ ధరలు పెరగడంతో క్యాటరింగ్ విభాగం లాభదాయకత తగ్గినట్లు మార్కెట్ వర్గాలు పేర్కొంటున్నాయి. అయినప్పటికీ ప్రయాణికులకు ఆహార సేవల్లో ఎలాంటి అంతరాయం కలగకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు వేగంగా అమలు చేస్తున్నట్లు సంస్థ స్పష్టం చేసింది

# ఉజ్వల లబ్ధిదారులకు షాక్.. సబ్సిడీ గ్యాస్ సిలిండర్లు 9 నుంచి 4కు కుదింపు

న్యూఢిల్లీ: కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ప్రధాన మంత్రి ఉజ్వల యోజన (పీఎంయూవై) లబ్ధిదారులకు కీలక మార్పు ప్రకటించింది. ఇప్పటివరకు ఏడాదికి 9 సబ్సిడీ ఎల్పీజీ సిలిండర్లపై అందుతున్న రాయితీని ఇకపై కేవలం 4 సిలిండర్లకే పరిమితం చేయాలని నిర్ణయించింది. ఈ నిర్ణయంతో దేశవ్యాప్తంగా కోట్లాది మంది ఉజ్వల లబ్ధిదారులపై ప్రభావం పడే అవకాశం ఉందని భావిస్తున్నారు. 2016లో ప్రారంభమైన ఉజ్వల పథకం కింద పేద కుటుంబాలకు ఉచిత ఎల్పీజీ కనెక్షన్లు అందించడంతో పాటు సబ్సిడీ ప్రయోజనాలు కల్పించారు. ప్రారంభంలో ఏడాదికి 12 సబ్సిడీ సిలిండర్లకు అర్హత ఉండేది. అనంతరం ఈ సంఖ్యను 9కు తగ్గించగా, తాజాగా మరోసారి కోత విధిస్తూ 4 సిలిండర్లకే పరిమితం చేశారు. ఈ నిర్ణయానికి ప్రధాన కారణంగా లబ్ధిదారుల సగటు వినియోగాన్ని ప్రభుత్వం పేర్కొంటోంది. పెట్రోలియం మంత్రిత్వ శాఖ అధికారుల ప్రకారం, ఉజ్వల పథకం కింద గ్యాస్ కనెక్షన్లు పొందిన కుటుంబాలు సగటున ఏడాదికి నాలుగు సిలిండర్లను మాత్రమే వినియోగిస్తున్నట్లు గణాంకాలు వెల్లడించాయి. అదే వినియోగ స్థాయిని దృష్టిలో పెట్టుకుని సబ్సిడీ పరిమితిని నిర్ణయించినట్లు అధికారులు వివరించారు. అలాగే సబ్సిడీ సిలిండర్ల దుర్వినియోగం, అక్రమ విక్రయాలు, పక్కదారి పట్టింపు వంటి అంశాలు కూడా ప్రభుత్వ ఆందోళనకు కారణమైనట్లు సమాచారం. కొంతమంది లబ్ధిదారుల పేర్లతో తక్కువ ధరకు పొందిన సిలిండర్లను ఇతరులకు విక్రయిస్తున్నారనే ఆరోపణలు గత కొంతకాలంగా వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో సబ్సిడీ వ్యవస్థను మరింత లక్ష్యబద్ధంగా మార్చేందుకు కేంద్రం ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. అయితే సబ్సిడీ పూర్తిగా రద్దు కాలేదు. ఉజ్వల లబ్ధిదారులకు ఇప్పటివరకు అందుతున్నట్లుగానే ఒక్కో 14.2 కిలోల సిలిండర్‌పై రూ.300 సబ్సిడీ కొనసాగుతుంది. కానీ ఈ రాయితీ ఇకపై ఏడాదిలో మొదటి నాలుగు రీఫిల్లులకే వర్తించనుంది. ఆ తర్వాత తీసుకునే సిలిండర్లకు పూర్తి మార్కెట్ ధర చెల్లించాల్సి ఉంటుంది. ఇటీవల అంతర్జాతీయ మార్కెట్‌లో ఇంధన ధరలు పెరగడం, దేశీయంగా వంటగ్యాస్ ధరలు వరుసగా పెరుగుతుండటం కూడా ఈ నిర్ణయం చర్చనీయాంశంగా మారడానికి కారణమైంది. ఇప్పటికే గృహ వినియోగ ఎల్పీజీ సిలిండర్ ధరలు పెరిగిన నేపథ్యంలో సబ్సిడీ పరిమితి తగ్గించడం పేద కుటుంబాలపై అదనపు భారం మోపే అవకాశముందని పలువురు ఆర్థిక నిపుణులు అభిప్రాయపడుతున్నారు. మరోవైపు ప్రభుత్వం మాత్రం నిజమైన వినియోగ అవసరాలకు అనుగుణంగా సబ్సిడీని పునర్వ్యవస్థీకరించామని, పథకం లక్ష్యాలను కొనసాగిస్తూనే వ్యయ నియంత్రణకు ప్రాధాన్యత ఇచ్చామని స్పష్టం చేసింది

# అనాథ పిల్లలకూ 'తల్లికి వందనం' వర్తింపు: మంత్రి నారా లోకేష్ కీలక నిర్ణయం

అమరావతి (కడప మనస్సాక్షి), జూన్ 19: రాష్ట్రంలోని పాఠశాల విద్యాశాఖపై ఉన్నతాధికారులతో నిర్వహించిన సుదీర్ఘ సమీక్షా సమావేశంలో ఐటీ, ఎలక్ట్రానిక్స్ మరియు విద్యాశాఖల మంత్రి నారా లోకేష్ ఒక మానవీయమైన, కీలకమైన నిర్ణయాన్ని తీసుకున్నారు. తల్లిదండ్రులు లేని అనాథ పిల్లలకు సైతం ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు ఖచ్చితంగా అందాలన్న సంకల్పంతో, రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్ఠాత్మక 'తల్లికి వందనం' పథకాన్ని అనాథ పిల్లలకు కూడా వర్తింపజేయాలని ఆయన ఆదేశాలు జారీ చేశారు. ఈ పథకం అమలు కోసం అనాథ పిల్లల యొక్క గార్డియన్ల (సంరక్షకుల) వివరాలను అత్యంత ఖచ్చితత్వంతో సేకరించాలని మంత్రి లోకేష్ అధికారులను పురమాయించారు. ఒకవేళ పిల్లలకు ఎవరూ లేని పక్షంలో, ఆ నిధులను నేరుగా జిల్లా కలెక్టర్లకు పంపి, వారి పర్యవేక్షణలో పిల్లలకు చేరేలా చూడాలన్నారు. అంతేకాకుండా, సదరు అనాథ పిల్లల పేర్లపైనే ప్రత్యేకంగా బ్యాంక్ ఖాతాలను తెరిచి, పథకం నిధులను అందులో జమ చేయాలని సూచించారు. ఆ పిల్లలు తమ చదువు పూర్తి చేసుకున్న తర్వాత, ఆ మొత్తాన్ని వారి స్వతంత్ర అవసరాల కోసం స్వేచ్ఛగా వినియోగించుకునేలా ఒక శాశ్వత విధానాన్ని రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ఇది వారి భవిష్యత్తుకు ఒక బలమైన ఆర్థిక రక్షణగా నిలుస్తుందని మంత్రి అభిప్రాయపడ్డారు. రాష్ట్రవ్యాప్తంగా కడప మోడల్‌ను స్ఫూర్తిగా తీసుకుని ఈ ఏడాది 844 స్మార్ట్ కిచెన్ల నిర్మాణానికి తక్షణమే చర్యలు చేపట్టాలి. ఇప్పటికే పంపిణీ ప్రారంభమైన 'సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర' కిట్లను పాఠశాలల్లో నిర్వహించే మెగా పేరెంట్-టీచర్ మీటింగ్ (పీటీఏ -గ్రూా) సమయానికి పూర్తి చేయాలి. రాష్ట్రంలోని 430 కస్తూరిబా గాంధీ బాలికా విద్యాలయాల్లో (కేజీబీవీ - ఖ+దీఎ) చదువుతున్న 1,06,360 మంది విద్యార్థినుల సౌకర్యార్థం 53,180 బంక్ బెడ్లను వెంటనే ఏర్పాటు చేయాలి. ఈ సదుపాయాన్ని ఆంధ్రప్రదేశ్ (ఝూ) రెసిడెన్షియల్ స్కూల్స్, కాలేజీలకు కూడా విస్తరించాలి. తెలుగు అకాడమీ ముద్రించే పుస్తకాలను ప్రజలకు సులభంగా అందుబాటులోకి తెచ్చేందుకు అమెజాన్, ఫ్లిప్‌కార్ట్ వంటి ప్రముఖ ఈ-కామర్స్ ప్లాట్‌ఫార్మ్‌ల ద్వారా విక్రయించడానికి చర్యలు తీసుకోవాలి. ఈ ఉన్నత స్థాయి సమీక్షా సమావేశంలో విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి శ్యామలరావు, ఉన్నత విద్యాశాఖ కమిషనర్ నారాయణ భరత్ గుప్తాతో పాటు ఇతర ముఖ్య అధికారులు పాల్గొన్నారు.

## స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్‌లో ప్రతి ఓటరు భాగస్వామి కావాలి: ఈఆర్‌ఓ శారదా దేవి



తిరుపతి రాజనీతి: స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ –2026 కార్యక్రమంలో ప్రతి అర్హ ఓటరు తప్పనిసరిగా భాగస్వామి కావాలని తిరుపతి నియోజకవర్గ ఓటర్ నమోదు అధికారి శారదా దేవి పిలుపునిచ్చారు. ఇందిరానగర్, బాలాజీ కాలనీల్లో ఇంటింటి సర్వేను పరిశీలించిన ఆమె, జూన్ 15 నుంచి జూలై 14 వరకు బీఎల్‌ఓలు ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ, సేకరణ చేపడతారని తెలిపారు. అర్హులైన కొత్త ఓటర్ల నమోదు, మారిన చిరునామాల సవరణ, ద్వంద్వ ఓట్ల తొలగింపు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ప్రజలు పూర్తి వివరాలతో సహకరించి స్వచ్ఛమైన ఓటర్ల జాబితా రూపకల్పనకు తోడ్పడాలని కోరారు.

## పెళ్లకూరు ఎంపీడీవోగా బాధ్యతలు స్వీకరించిన సి. వేణయ్య



తిరుపతి రాజనీతి: తిరుపతి జిల్లా పెళ్లకూరు మండల అభివృద్ధి అధికారి (ఎంపీడీవో)గా బాధ్యతలు స్వీకరించిన సి. వేణయ్యకు వీఆర్వో అసోసియేషన్ తిరుపతి డివిజన్ అధ్యక్షుడు, రాష్ట్ర జాయింట్ సెక్రటరీ జి. చెంగల్రాయులు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా చెంగల్రాయులు మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉంటూ, సేవాభావంతో పనిచేసే అధికారిగా వేణయ్య మంచి గుర్తింపు తెచ్చుకుంటారని ఆశాభావం వ్యక్తం చేశారు. మండల అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం, సంక్షేమ పథకాల అమలులో సమర్థవంతంగా పనిచేసి ఆదర్శ అధికారిగా నిలవాలని ఆకాంక్షించారు.

## స్వర్ణముఖి ప్రమాద బాధిత కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు



రాజనీతి: స్వర్ణముఖి నదిలో జరిగిన విషాద ఘటనలో మృతి చెందిన నలుగురు బాలుర కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలిచింది. ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎం రిలీఫ్ ఫండ్) ద్వారా మంజూరైన పరిహారం చెక్కులను జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్, చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నానితో కలిసి గురువారం అందజేశారు. ప్రతి కుటుంబానికి రూ. 2 లక్షల చొప్పున ప్రకటించిన సహాయంలో మిగిలిన మొత్తాన్ని పంపిణీ చేసి పూర్తి పరిహారం అందించారు. పిల్లలను కోల్పోయిన కుటుంబాల బాధను ప్రభుత్వం అర్థం చేసుకుంటోందని, అవసరమైన సహకారం ఎల్లప్పుడూ అందిస్తామని కలెక్టర్ భరోసా ఇచ్చారు.

## రోడ్డు ప్రమాదంలో ఏఆర్ కానిస్టేబుల్ కు తీవ్ర గాయాలు



రేణిగుంట రాజనీతి: రేణిగుంట-- కడప జాతీయ రహదారి కుక్కల దొడ్డి దర్గా సమీపంలో గురువారం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. రైల్వే కోడూరు వైపు నుంచి వస్తున్న కారును వెనుక నుంచి మరో కారు ఢీకొట్టడంతో వాహనం అదుపుతప్పడంతో ఎదురుగా వస్తున్న లగేజ్ వ్యాన్ బలంగా ఢీకొట్టింది. ఢీకొన్న దాటికి కారు బోల్తా పడింది. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న తిరుపతికి చెందిన ఏఆర్ కానిస్టేబుల్ మణికంఠ తీవ్రంగా గాయపడగా, లగేజ్ వ్యాన్ డ్రైవర్ కాలికి గాయాలయ్యాయి. స్థానికులు వెంటనే స్పందించి క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించారు. ప్రమాదంపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## సారధి పోర్టల్ సమస్యలు పరిష్కారం.. ఎల్ఎల్ఆర్ సేవలు పునఃప్రారంభం




రాజనీతి: రాష్ట్రవ్యాప్తంగా గత రెండు రోజులుగా సారధి పోర్టల్‌లో ఏర్పడిన సాంకేతిక సమస్యల కారణంగా నిలిచిపోయిన లెర్నర్స్ లైసెన్స్ సేవలను పూర్తిస్థాయిలో పునరుద్ధరించినట్లు జిల్లా రవాణా శాఖాధికారి కొర్రపాటి మురళీమోహన్ తెలిపారు. ప్రస్తుతం ఎల్ఎల్ఆర్ దరఖాస్తుల స్వీకరణ, పరీక్షల నిర్వహణ, అనుమతుల జారీ సేవలు యథావిధిగా కొనసాగుతున్నాయని వెల్లడించారు. డ్రైవింగ్ నైపుణ్య పరీక్షలు కూడా నిర్ణీత షెడ్యూల్ ప్రకారం జరుగుతున్నాయని, ఇప్పటికే స్లాట్‌లు బుక్ చేసుకున్న అభ్యర్థులు సంబంధిత కేంద్రాలకు హాజరుకావాలని సూచించారు. సేవలు పొందలేకపోయిన వారు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు.

## ఆహార భద్రతకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవు: కమిషనర్ శారదా దేవి



తిరుపతి రాజనీతి: తిరుపతి నగరంలో ప్రజారోగ్యానికి హాని కలిగించే ఆహార వ్యాపార సంస్థలపై ఎలాంటి రాజీ ఉండదని నగరపాలక సంస్థ కమిషనర్ శారదా దేవి హెచ్చరించారు. హోటళ్లు, రెస్టారెంట్లు, బేకరీలు, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లు, మాంసం–-చేపల విక్రయ కేంద్రాలు పరిశుభ్రత, ఆహార భద్రతా ప్రమాణాలు కచ్చితంగా పాటించాలని సూచించారు. కుళ్లిన, గడువు ముగిసిన ఆహార పదార్థాల నిల్వ, విక్రయాలు, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగం పూర్తిగా నిషేధమన్నారు. ఆకస్మిక తనిఖీల్లో ఉల్లంఘనలు గుర్తిస్తే ఆహార స్వాధీనం, ట్రేడ్ లైసెన్స్ రద్దు, సంస్థల మూసివేతతో పాటు క్రిమినల్ చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

## విద్యార్థుల భద్రతపై రవాణాశాఖ ప్రత్యేక తనిఖీలు.. 3 బస్సులు సీజ్



తిరుపతి రాజనీతి: విద్యార్థుల రవాణా భద్రతకు ప్రాధాన్యత ఇస్తూ జిల్లా రవాణాశాఖ అధికారి కొర్రపాటి మురళీమోహన్ ఆదేశాల మేరకు జిల్లావ్యాప్తంగా విద్యాసంస్థల బస్సులపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. శ్రీకాళహస్తి, పుత్తూరు, సూళ్లూరుపేటతో పాటు తిరుపతి నగర పరిధిలో తనిఖీలు చేపట్టి ఫిట్‌నెస్, పన్నులు, ఫైర్ ఎక్స్‌టింగ్విషర్, ఫస్ట్ ఎయిడ్, స్పీడ్ గవర్నర్ వంటి భద్రతా ప్రమాణాలను పరిశీలించారు. త్రైమాసిక పన్నులు చెల్లించని మూడు బస్సులను సీజ్ చేసి, వివిధ ఉల్లంఘనలపై 12 వాహనాలపై కేసులు నమోదు చేసి రూ.లక్ష జరిమానా విధించారు. విద్యార్థుల భద్రత విషయంలో నిర్లక్ష్యాన్ని సహించబోమని హెచ్చరించారు.

## రేణిగుంట విమానాశ్రయంలో కర్ణాటక సీఎం కు ఘన స్వాగతం



రేణిగుంట రాజనీతి: కర్ణాటక రాష్ట్ర ముఖ్యమంత్రి డి.కె. శివకుమార్‌కు గురువారం రేణిగుంట అంతర్జాతీయ విమానాశ్రయంలో ఘన స్వాగతం లభించింది. కర్ణాటక నుంచి ప్రత్యేక విమానంలో కుటుంబ సమేతంగా రేణిగుంట విమానాశ్రయానికి చేరుకున్న ఆయనకు విమానాశ్రయంలో అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు స్వాగతం పలికారు. అనంతరం రోడ్డు మార్గాన తిరుమలకు బయలుదేరి వెళ్లారు.

## ఒక్క యోగా సెషన్‌తో ఆరోగ్యం.. గిన్నిస్ రికార్డు! యోగాంధ్ర 2026 ఆంధ్రను మార్చేస్తోంది




అమరావతి రాజనీతి: ఇంటర్నేషనల్ యోగా డే సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం యోగాంధ్ర 2026 కార్యక్రమాన్ని భారీ స్థాయిలో నిర్వహిస్తోంది. ఒక్క కోటి మంది ప్రజలు పాల్గొనేలా రాష్ట్రవ్యాప్తంగా విస్తృత సన్నాహాలు చేస్తున్నారు. కాలం: జూన్ 7 నుంచి జూన్ 21 వరకు (జూన్‌ను 'యోగా మాసం'గా ప్రకటించారు) ప్రధాన కార్యక్రమం: జూన్ 21న అమరావతి కృష్ణా నది వెస్ట్ బైపాస్ వంతెన వద్ద 25,000 మంది పాల్గొనే భారీ యోగా సెషన్ లక్ష్యం: గిన్నిస్ వరల్డ్ రికార్డు సాధించడం నమోదులు: ఇప్పటికే లక్షలాది మంది ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకున్నారు ప్రత్యేకత: ప్రతి జిల్లాలో థీమ్ ఆధారిత యోగా కార్యక్రమాలు, పోలీసులు, రైతులు, విద్యార్థులు, ఉద్యోగులు అందరూ పాల్గొనడం ఎక్కడ జరుగుతుంది? అమరావతి (ప్రధాన కార్యక్రమం) విశాఖపట్నం, తిరుపతి, కడప, లేపాక్షి వంటి ప్రముఖ ప్రదేశాల్లో స్పెషల్ ఈవెంట్స్ రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో గ్రామాలు, స్కూళ్లు, కాలేజీలు, కార్యాలయాల్లో యోగా సెషన్లు యోగా ప్రయోజనాలు గుర్తుంచుకోండి: శారీరక ఆరోగ్యం మెరుగుపరచడం, మానసిక ఒత్తిడి తగ్గించడం, రోగనిరోధక శక్తి పెంచడం, దీర్ఘాయువు కోసం సహాయం

ఎవరైనా పాల్గొనవచ్చు!

యోగాంధ్ర అధికారిక వెబ్‌సైట్ (ఎశీస్త్రుఅనస్ట్రతీఖు.ఖజూ.స్త్రశీజ.ఱఅ) ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. రేపటి నుంచి మరిన్ని కార్యక్రమాలు మరింత ఊపందుకోనున్నాయి.

యోగాంధ్ర 2026 కేవలం ఒక కార్యక్రమం కాదు --- ఆరోగ్యవంతమైన ఆంధ్రప్రదేశ్‌ను నిర్మించడానికి భారీ ప్రయత్నం. జూన్ 21న చరిత్ర సృష్టించడానికి అందరూ భాగస్వాములవ్వండి!

యోగం చేద్దాం... ఆరోగ్యం సాధిద్దాం!

యోగాంధ్ర 2026 -- ఆరోగ్యవంతమైన ఆంధ్రప్రదేశ్ వైపు ఒక మంచి అడుగు!

## ఉప్పరపల్లి గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ గంగమ్మ తల్లికి పూజలు నిర్వహించిన రామిరెడ్డి ధ్వజారెడ్డి



రైల్వే కోడూరు రాజనీతి: రైల్వే కోడూరు మండలం ఉప్పరపల్లి హరిజనవాడ గ్రామం నందు నిర్వహించిన శ్రీ శ్రీ గంగమ్మ తల్లి జాతర సందర్భంగా, గ్రామస్తుల ఆహ్వానం మేరకు హాజరై గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించిన వైసీపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు వైస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజారెడ్డి. గ్రామానికి విచ్చేసిన రామిరెడ్డి ధ్వజారెడ్డిని గ్రామస్తులు గ్రామ పెద్దలు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ చంగల్ రెడ్డి, దార్ల చంద్రశేఖర్, గోపి, సుబ్రహ్మణ్యం రాజు,మల్లు కృష్ణ రెడ్డి, రమణ రెడ్డి, బత్తల సుబ్రమణ్యం, ప్రసాద్,కుంచం హరి, నాగరాజు , మహేష్, నితీష్, హరి, లక్ష్మీపతి , ఉప్పరపల్లి గిరి, వైసీపీ పార్టీ నాయకులు, అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# డయేరియాపై అప్రమత్తంగా ఉండాలి

**–సదుము కాలేజీ రోడ్డులో ఆరోగ్య సిబ్బంది అవగాహన**



సదుము, రాజనీతి: చిన్న పిల్లలలో వచ్చే నీళ్ల విరేచనాలు (డయేరియా) అత్యంత ప్రమాదకరమని, దీనిపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉంటూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని స్థానిక వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది పిలుపునిచ్చారు. సదుము మండల పరిధిలోని కాలేజీ రోడ్డు నందు వైద్య ఆరోగ్య సిబ్బంది స్థానిక మహిళలు, చిన్న పిల్లల తల్లులకు డయేరియా నివారణ మరియు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆరోగ్య సిబ్బంది మాట్లాడుతూ.. వర్షాకాలం ప్రారంభమవుతున్న తరుణంలో చిన్న పిల్లలకు వచ్చే నీళ్ల విరేచనాలు నిర్లక్ష్యం చేస్తే ప్రాణాంతకంగా మారుతాయని హెచ్చరించారు. పిల్లల ఆరోగ్యం విషయంలో తల్లులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఆరోగ్య విద్య ద్వారా సులభంగా అర్థమయ్యేలా వివరించారు. పరిసరాల పరిశుభ్రతతో పాటు తాగునీటి విషయంలో కాచి చల్లార్చిన నీటిని మాత్రమే అందించాలని సూచించారు. పిల్లలకు విరేచనాలు ప్రారంభమైన వెంటనే శరీరంలో నీటి శాతం (డీహైడ్రేషన్) తగ్గిపోకుండా ఉండేందుకు ఓఆర్ఎస్ (ూ=ూ) ద్రావణాన్ని ఎలా తయారు చేయాలో సిబ్బంది ప్రత్యక్షంగా చూపించారు. దాంతో పాటు విరేచనాల తీవ్రతను తగ్గించడానికి జింక్ మాత్రలను ఏ విధంగా వాడాలో వివరించి, వాటి ప్రాధాన్యతను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్య సిబ్బంది అవగాహన పోస్టర్లను ప్రదర్శిస్తూ స్థానిక తల్లులకు, మహిళలకు వ్యాధి నివారణోపాయాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు మరియు కాలేజీ రోడ్డు నివాసితులు పాల్గొన్నారు.

# ఆటో--కారు ఢీ ఇద్దరికి గాయాలు



రేణిగుంట రాజనీతి: పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం ఎదుట గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు గాయపడ్డారు. తిరుపతి నుంచి రేణిగుంట వైపు వస్తున్న కారు, ట్రాన్స్‌ఫార్మర్ వీధి నుంచి ప్రధాన రహదారిపైకి వచ్చిన ఆటోను ఢీకొట్టడంతో ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ఘటనలో ఆటో డ్రైవర్‌తో పాటు అందులో ప్రయాణిస్తున్న మరో వ్యక్తికి గాయాలైనట్లు సమాచారం. స్థానికులు వెంటనే స్పందించి క్షతగాత్రులను సమీప ఆసుపత్రికి తరలించారు. ప్రమాదానికి గల పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# చేపల మార్కెట్‌లో కుళ్లిన చేపల కలకలం.. రెండు దుకాణాలు సీజ్



తిరుపతి రాజనీతి: నగరంలోని లీలామహల్ చేపల మార్కెట్‌లో కుళ్లిన చేపలు, రొయ్యలు విక్రయిస్తున్నట్లు వచ్చిన ఫిర్యాదులపై నగరపాలక సంస్థ అధికారులు గురువారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్ ఆధ్వర్యంలో చేపట్టిన తనిఖీల్లో షాప్ నంబర్ 9, 10లో సుమారు 150--200 కిలోల మేర చెడిపోయి దుర్వాసన వెదజల్లుతున్న చేపలు, రొయ్యలు గుర్తించారు. ఫ్రీజర్లలో పరిశుభ్రత లేక పురుగులు పట్టినట్లు అధికారులు తెలిపారు. స్వాధీనం చేసుకున్న నిల్వలను డంపింగ్ యార్డుకు తరలించి, సంబంధిత రెండు దుకాణాల ట్రేడ్ లైసెన్సులు రద్దు చేసి సీజ్ చేశారు. ప్రజారోగ్యంతో చెలగాటమాడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# చేతుల శుభ్రత ఆరోగ్యానికి భద్రత

**–డాక్టర్ రెడ్డెప్ప, డిప్యూటీ హెచ్.ఈ.ఓ. మహమ్మద్ రఫీ**

గుర్రంకొండ, రాజనీతి: పరిశుభ్రత అనేది ప్రతి ఒక్కరి జీవితంలో భాగం కావాలని, ముఖ్యంగా చేతుల శుభ్రత పాటించడం ఆరోగ్యానికి ఎంతో భద్రత అని తరిగొండ వైద్యులు డాక్టర్ చిన్న రెడ్డెప్ప, డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ (హెచ్.ఈ.ఓ.) మహమ్మద్ రఫీ అన్నారు. 'స్టాప్ డయేరియా కాంపెయిన్'లో భాగంగా గుర్రంకొండలోని స్థానిక సచివాలయంలో చిన్న పిల్లల తల్లులకు ఒక ప్రత్యేక అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ.. జూన్ 16 నుండి జూలై 31 వరకు రాష్ట్రవ్యాప్తంగా 'స్టాప్ డయేరియా' కార్యక్రమం నిర్వహించడం జరుగుతోందని తెలిపారు. ఒక వైరస్ కారణంగా రోజుకు 4 లేదా 5 సార్లు పలుచగా విరేచనాలు కావడాన్ని డయేరియా అంటారని, దీనివల్ల ఐదు సంవత్సరాల లోపు పిల్లలు అనారోగ్యానికి గురికాకుండా చూడటం, మరణాలను పూర్తిగా నియంత్రించడమే ఈ కాంపెయిన్ ముఖ్య ఉద్దేశ్యమని స్పష్టం చేశారు.

**డయేరియా ముప్పు నుండి పిల్లలను కాపాడటానికి ఆరోగ్య అధికారులు పలు సూచనలు చేశారు:**

–ఆరు నెలల లోపు చిన్నారులకు తల్లిపాలు తప్ప వేరే ఏ పదార్థాలు ఇవ్వకూడదు.

–తాగునీటిని తప్పనిసరిగా కాచి, చల్లార్చిన తర్వాతే తాగాలి.

–తాజాగా వండిన పౌష్టికాహారాన్ని మాత్రమే తీసుకోవాలి, చద్ది ఆహారం తినరాదు. ఆహార పదార్థాలపై ఎల్లప్పుడూ మూతలు ఉంచాలి.

–వ్యక్తిగత మరుగుదొడ్లను ఉపయోగించడంతో పాటు, ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి. ఈ సందర్భంగా తల్లులకు చేతులు శుభ్రం చేసుకునే 'ఆరు




దశలను' సిబ్బంది స్వయంగా చేసి చూపించారు. అలాగే శరీరంలో నీటి శాతం తగ్గకుండా రక్షించే ఓఆర్ఎస్ ద్రావణాన్ని ఎలా తయారు చేసుకోవాలో ప్రత్యక్షంగా వివరించారు. జూన్ నెల అంతా మలేరియా వ్యతిరేక మాసముగా నిర్వహిస్తున్నామని, దోమల పెరుగుదలను అరికట్టేలా ప్రతి ఒక్కరు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అలాగే క్షయ (టి.బి.) వ్యాధి లక్షణాలను వివరించి, అలాంటి అనుమానం ఉన్నవారు తక్షణమే స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో ఉచితంగా కళ్లె పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఈ నెల 28న పల్స్ పోలియో కార్యక్రమం ఉన్నందున, అప్పుడే పుట్టిన బిడ్డ నుండి ఐదు సంవత్సరాల లోపు పిల్లలందరికీ తప్పకుండా పోలియో చుక్కలు వేయించి విజయవంతం చేయాలని కోరారు. ఈ సదస్సులో పి.హెచ్.ఎన్ (ూంచీ) మద్దమ్మ, ఆరోగ్య పర్యవేక్షకులు సుజాత, ఏఎన్ఎం (ూచీవీ) నాగ జ్యోతి, ఆశా కార్యకర్త రెడ్డెమ్మ, చిన్నపాపల తల్లులు మరియు వారి సహాయకులు పాల్గొన్నారు..

# పోలియో రహిత సమాజం అందరి బాధ్యత

**–శంకరయ్య యం డి ఓ పీలేరు**

పీలేరు రాజనీతి: ప్రతి బిడ్డకు పోలియో రహిత భవిష్యత్తు మన బాధ్యత అని పీలేరు మండల అభివృద్ధి అధికారి శంకరయ్య అన్నారు పీలేరు మండల అభివృద్ధి కార్యక్రమంలో పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా అంతర్ శాఖల సమన్వయ సమావేశములో శంకరయ్య పాల్గొని అమూల్య సూచన సలహాలిచ్చారు ఈ సందర్భంగా శంకరయ్య మాట్లాడుతూ ఐదు సంవత్సరాల లోపు పిల్లలకు సోకే పోలియో వ్యాధి, నాడీ వ్యవస్థ దెబ్బతిని అంగవైకల్యం వస్తుందని,నివారనే లేని ఈ వ్యాధి రాకుండా ఉ ండుటకు రెండు పోలియో చుక్కలే మార్గమని, కావున జూన్ 28వ తేదీ ఆదివారం నిర్వహించబోయే అప్పుడే పుట్టబోయే బిడ్డనుండి ఐదు సం లోపు పిల్లలకు పోలియో చుక్కలు వేయు వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని హితవు పలికారు.మండల యంఇఓ గారు తెలుపుతూ విద్యాశాఖ తరుపున పూర్తి సహాయ సహకారాలు ఈ కార్యక్రమంలో ఉంటామని తెలిపారు. తలుపుల ,రేగల్లు ప్రదానవైద్యాధికారులు డా: శ్రీ గిరిష డా: రాధా మాధవి గారు సంయుక్తంగా ప్రకటిస్తూ పీలేరు మండలంలో గుర్తించిన 0–5 సం: పిల్లలు మొత్తం 19,775, అని 44



పోలియో బూతులలో ,పిల్లలకు చుక్కలు వేయడం జరుగుతుందని ,ఈ కార్యక్రమానికి మండలంలోని ప్రభుత్వ,ప్రవేటు,వివిధ యన్ జి ఓ సంస్థల అధికారులు,వివిధ స్థాయి సిబ్బంది కార్యక్రమం జయప్రదంచేయాలని, కోరారు.కార్యక్రమంలో పి.హెచ్.యన్ కుసుమ, మండలంలోని అందరూ క్షేత్ర స్థాయి ఆరోగ్యశాఖ పర్యవేక్షణ అధికారులు, ఐసిడియస్ పర్యవేక్షణ అధికారులు, ఏ యన్ యం లు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎల్ నినో ప్రభావం: ఆంధ్రప్రదేశ్‌పై పెరుగుతున్న ఆందోళన

–ఎల్ నినో అంటే ఏమిటి?

రాజనీతి: ఎల్ నినో అనేది పసిఫిక్ మహాసముద్రంలోని మధ్య మరియు తూర్పు ప్రాంతాల్లో సముద్ర ఉపరితల జలాల ఉష్ణోగ్రతలు సాధారణ స్థాయికంటే అసాధారణంగా పెరగడం వల్ల ఏర్పడే సహజ వాతావరణ దృగ్విషయం. దీని ప్రభావం ప్రపంచంలోని అనేక దేశాల వాతావరణ పరిస్థితులపై కనిపిస్తుంది. భారతదేశంలో ముఖ్యంగా నైరుతి రుతుపవనాలపై ప్రభావం చూపుతూ వర్షపాతం తగ్గే పరిస్థితులను సృష్టించే అవకాశం ఉంటుంది. ఆంధ్రప్రదేశ్‌లో పరిస్థితి :వాతావరణ నిపుణుల అంచనాల ప్రకారం, ఎల్ నినో ప్రభావం కారణంగా ఆంధ్రప్రదేశ్‌లో ఉష్ణోగ్రతలు పెరగడం, వర్షపాతం తగ్గే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా వర్షాధార వ్యవసాయంపై ఆధారపడిన ప్రాంతాల్లో నీటి కొరత మరియు వ్యవసాయ సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని పేర్కొంటున్నారు.

ఎక్కువగా ప్రభావితమయ్యే జిల్లాలు

రాయలసీమ ప్రాంతం (అత్యధిక ప్రమాదం)

– అనంతపురం

–శ్రీ సత్యసాయి

–కర్నూలు

–నంద్యాల

–వైఎస్ఆర్ కడప

–అన్నమయ్య

–చిత్తూరు

ఇతర ప్రభావిత జిల్లాలు

–ప్రకాశం

–నెల్లూరు

–బాపట్ల

–పల్నాడు

ఈ జిల్లాల్లో వర్షాభావ పరిస్థితులు, భూగర్భ జలాల తగ్గుదల మరియు వ్యవసాయ రంగంపై ప్రతికూల ప్రభావాలు కనిపించే అవకాశం ఉందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. సంభవించే ప్రభావాలు... వ్యవసాయం: ఖరీఫ్ పంటల సాగు



ఆలస్యం కావడం, సాగునీటి కొరత, పంటల దిగుబడులు తగ్గే అవకాశం ఉంది. ముఖ్యంగా అధిక నీటి అవసరం ఉన్న పంటలు ఎక్కువగా ప్రభావితమయ్యే అవకాశం ఉంది. ఉష్ణోగ్రతలు: రాష్ట్రంలో సాధారణ స్థాయికంటే అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉంది. వేడి గాలుల తీవ్రత పెరగడం వల్ల ప్రజలు ఆరోగ్య సమస్యలను ఎదుర్కొనే పరిస్థితి ఏర్పడవచ్చు. నీటి వనరులు: చెరువులు, బావులు, రిజర్వాయర్లలో నీటి మట్టాలు తగ్గే అవకాశం ఉంది. భూగర్భ జలాలపై ఒత్తిడి మరింత పెరగవచ్చు.

రైతులపై ప్రభావం: పంటల నష్టం, దిగుబడులు తగ్గడం వల్ల రైతుల ఆదాయంపై ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉంది. తీసుకోవాల్సిన జాగ్రత్తలు: –వర్షపు నీటి సంరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలి. –డ్రిప్ మరియు స్ప్రింక్లర్ సాగు విధానాలను వినియోగించాలి. –తక్కువ నీటి అవసరం ఉన్న పంటలను సాగు చేయాలి. –పంటల బీమా తప్పనిసరిగా చేయించుకోవాలి. –అధికారిక వాతావరణ హెచ్చరికలను ఎప్పటికప్పుడు గమనించాలి. –జిల్లా వ్యవసాయ అధికారుల సూచనలను అనుసరించాలి. రాష్ట్ర ప్రభుత్వం, వ్యవసాయ శాఖ మరియు వాతావరణ నిపుణులు పరిస్థితులను నిరంతరం పరిశీలిస్తున్నారు. ఎల్ నినో ప్రభావంతో ఆంధ్రప్రదేశ్‌లో సాధారణం కంటే తక్కువ వర్షపాతం, అధిక ఉష్ణోగ్రతలు మరియు నీటి కొరత సమస్యలు తలెత్తే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా రాయలసీమ జిల్లాలు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉంది. రైతులు మరియు ప్రజలు అధికారిక వాతావరణ సూచనలను అనుసరిస్తూ ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటే నష్టాలను కొంతవరకు తగ్గించుకోవచ్చు.

ఎల్ నినో హెచ్చరిక -- ముందుజాగ్రత్త చర్యలు తీసుకోండి!

Printed, Published & Owned by Smt.kakarla padmaja, Published at Do.No.3-267/5, Ragavendra Colony, Greemspeta, Chittoor Dist, Ap. and Printed at Prajasakthi Press, Renigunta road, Tirupati, Chittoor, A.P. Editor : N.Nagaraju, RNI No. APTEL/2013/49614